ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 21 జనవరి 2026 www.prajaswaramdaily.com 2 PM

# వరంగల్ డిప్యూటీ కలెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు



**వరంగల్, ప్రజాస్వరం**
వరంగల్ డిప్యూటీ కలెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేస్తున్నది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు డిప్యూటీ కలెక్టర్ వేంకట్ రెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. దీంతో దింతో వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు.



# బేగంపేట ఫ్లైఓవర్ పై కారు బోల్తా

**బేగంపేట, ప్రజాస్వరం**
హైదరాబాద్ లోని బేగంపేట ఫ్లైఓవర్ పై కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు, ఆస్పత్రికి తరలించారు. దీంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.

## త్వరలో హరీష్ రావు

# అనుచరులు ఆరుగురికి నోటీసులు



**సిట్ దర్యాప్తు వేగవంతం**

హైదరాబాద్, ప్రజాస్వరం
**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్.. దర్యాప్తును వేగవంతం చేసింది. త్వరలో హరీష్ రావు అనుచరులు ఆరుగురికి నోటీసులు అధికారులు ఇవ్వనున్నారు. హరీష్ రావుతో పాటు తన అనుచరుల ఫోన్లను కూడా ప్రణీత్ రావు టీం ట్యాప్ చేసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల తరువాత కొన్ని నెలల పాటు హరీశ్ రావు ఫోన్ ట్యాప్ అయినట్లు ఆధారాలతో సహా పోలీసులు వివరించారు. విచారణలో పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలను పేపర్ మీద హరీష్ రావు రాసుకొన్నారు. హరీష్ రావు ఫోన్ ఎప్పుడెప్పుడు ట్యాప్ అయిందో తేదీలను సిట్ అధికారులు తెలిపారు.**




# బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా మహారాష్ట్ర మంత్రి ఆశిష్ షెలర్

హైదరాబాద్, ప్రజాస్వరం
తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై గ బీజేపీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. బీజేపీ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్.. మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికల పర్యవేక్షణకు ఇన్ చార్జిలను ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా మహారాష్ట్ర మంత్రి ఆశిష్ షేలర్, కో ఇన్చార్జులుగా అశోక్, రేఖా శర్మలను నియమించారు. ఇప్పటికే జిల్లాల వారీగా రాష్ట్ర నేతలను ఇన్ చార్జిలుగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రకటించారు.

# రూ.1000కోట్లతో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్



**సరడ్ సంస్థతో ప్రభుత్వం ఎరివోయూ**

**సంస్థ సీఈవోతో సీఎం భేటీ**

**దావోస్లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం**

**దావోస్, ప్రజాస్వరం**
విమానయాన రంగంలో తెలంగాణ మరో కీలక ముందడుగు పడింది. అమెరికాకు చెందిన సరడ్ సంస రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనీట్ ఏర్పాటుకు అంగీకరించింది. రాబోయే మూడు నుంచి ఐదేళ్లలో రూ.1000 కోట్ల పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. దావోస్లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సందర్భంగా సీఎం రేవంత్ రెడితో సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. వరంగల్ లేదా ఆదిలాబాద్లో ఎంఆర్ఓ కేంద్రం ఏర్పాటు చేయనుంది.

# కరాటే కళ్యాణిపై దాడికి యత్నం!

**హైదరాబాద్, ప్రజాస్వరం**



తనపై దాడి జరిగిందంటూ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కరాటే కళ్యాణి చేశారు. టీటీడీలో లక్కీ డ్రా పేరుతో ప్రచారం చేసిన ఇద్దరు నిందితులను కరాటే కళ్యాణి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితులను పట్టుకునే క్రమంలో కళ్యాణిపైకి నిందితులు దూసుకొచ్చారు. ఆదిభట్ల వండర్ లా వద్ద నిందితులు లక్కీ డ్రా పేరుతో ప్రచారం చేస్తూ ఉండగా పంజాగుట్ట పోలీసుల సహాయంతో కళ్యాణి పట్టుకున్నారు. నిందితులు కరాటే కళ్యాణి చున్నీ లాగినట్లు సమాచారం.

# కూలిన మిలిటరీ శిక్షణ విమానం

**ప్రయాగ్ రాజ్, ప్రజాస్వరం**



మిలిటరీ శిక్షణ విమానం కూలింది. ఉత్తర్ప్రదేశ్ ప్రయాగ్రాజ్లో ఈ ఘటన జరిగింది. సాధారణ శిక్షణలో ఉండగా స్థానిక కేపీ కాలేజీ సమీపంలోని చెరువులో ఆర్మీ విమానం కూలినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని దీనిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# ఏటా జూలైలో ఫాలోఅప్ సదస్సు

**సీఎం రేవంత్**

**దావోస్, ప్రజాస్వరం**
వరల్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని ఙ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దావోస్ లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతీ సంవత్సరం జులైలో హైదరాబాద్ లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మదతు తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దీనకర్ మునగాల భేటీ అయ్యారు. హైదరాబాద్ బ్లైజ్ ఆర్ అండ్ డీ సెంటర్ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వంతో ఆయన ఎంవోయూ కుదుర్చుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేయం

**ఎవరు మద్దతు కోరినా ఇస్తాం : కవిత**




**హైదరాబాద్, ప్రజాస్వరం**
జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని, అందుకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మదతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. త్వరిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# దావోస్‌లో మెగాస్టార్ చిరంజీవి

**దావోస్, ప్రజాస్వరం**



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సదస్సుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా చిరంజీవితో కలిసి ఒకే వేదికపై కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

# గంజాయిని స్వాధీనం చేసుకున్న మేడ్చల్ పోలీసులు



**మేడ్చల్,(ప్రజాస్వరం):**
గంజాయిని స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేసినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. ఆయన వివరాలప్రకారం మేడ్చల్ స్టేషన్ పరిధిలో గంజాయి క్రయవిక్రయాలు చేస్తున్న పది మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వారి నుండి 1.12 లీటర్ల ఆషిష్ ఆయిల్,6 కిలోల పొడి గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఆషిష్ ఆయిల్,పొడి గంజాయి ని తెచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నట్లు తెలిపారు.

# తూప్రాన్ 16వార్డులో బీఆర్ఎస్ గెలువాలి

**తూప్రాన్ , జనవరి 21 (ప్రజాస్వరం) : పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి**



తూప్రాన్ మున్సిపాలిటీలోని 16 వార్డులలో బిఆర్ఎస్ కారు అభ్యర్థులే గెలవాలని ఇంటింటా ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు వార్డులో అభ్యర్థి ఎవరైనా ఓటు కారు గుర్తుకే వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఇంటింటికి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల బాకీ కార్డు లను ఇస్తూ ఈ గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ ను ఓడించాలని కోరుతున్నారు 16వ వార్డులో అభ్యర్థి విజయం కోసం ప్రచారంలో ముందున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ 16వ వార్డు ఇంచార్జ్ గొల్లపల్లి నరేందర్ రెడ్డి ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ రమేష్ ముదిరాజ్ హైమద్ నరేష్ నారాయణ నాగరాజు తదితరులు ఉన్నారు